పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు


## సుపరిపాలనతో బాటు సూపర్ సిక్స్ పథకాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం



**పలమనేరు పెన్ పవర్ జులై 12**

సుపరిపాలనతో బాటు సూపర్ సిక్స్ పథకాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఎంతో నమ్మకం ఏర్పడిందని,ఇందుకు ముఖ్యంగా సీఎం చంద్రబాబు నాయుడు కృషి ఎంతో ఉందని టీడీపీ గంగవరం మండల అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ అన్నారు.శనివారం సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమాన్ని పత్తికొండ పంచాయితీ పత్తికొండ గ్రామంలో ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో ప్రజలకు అందించిన మంచి పనులు తెలిపే కరపత్రాలను అందించి కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు ఇవ్వాలని కోరారు.ఇందులో టీడీపీ సీనియర్ నాయకులు హరిబాబు,యూనిట్ ఇంచార్జి దేవేందర్ రెడ్డి, పంచాయతీ అధ్యక్షులు రంగప్ప నాయుడు, ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప,బూత్ కమిటీ కన్వీనర్ పార్వతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది అభివృద్ధి పాలన అందరికీ తెలియపరచాలి -ఎమ్మెల్యే విజయశ్రీ







**సూళ్లూరుపేట,పెన్ పవర్, జూలై 12**

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రభుత్వం ప్రజలకు చేసిన ప్రతి అభివృద్ధి ప్రజలకు వివరించడమే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని సుళూరుపేట ఎమ్మెల్యే నె లవల.విజయశ్రీ సూచించారు. శనివారం ఈ కార్యక్రమంలో భాగంగా తడ మండల పరిధిలోని కాదలూరు, వెండ్లురుపాడు, మాం బట్టు, చేనిగుంట, గ్రామాల్లో పర్యటించిన శాసనసభ్యురానికి మేళతాళాల, కోలాట నాట్యాల మధ్య పూల మాలలు వేస్తూ ఘన స్వాగతం పలికారు. కాదలూరు గ్రామంలో మాజీ సర్పంచ్, తెలుగుదేశం నాయకుడు వేలూరు చంద్రయ్య కార్యకర్తలతో గ్రామంలోకి ఘనంగా ఆహ్వానించారు. ప్రతి ఇంటిని సందర్శించి చేసిన అభివృద్ధి కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో ఆ గ్రామంలో 25 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్లు శిలాఫలకం ప్రారంభించారు. అదేవిధంగా ఆ గ్రామానికి 50 లక్షల నిధులతో చెరువు కట్ట మరమ్మత్తుల చేపట్టారు. 300 గృహాలు మంజూరైన వాటిలో దాదాపు 100కు పైగా గృహాలు పలు దశల్లో పనులు సాగుతున్నట్లు వివరించారు. అదేవిధంగా మాంబట్టు గ్రామంలో చిల్లకూరు సురేష్ రెడ్డి, వేనాటి జనార్దన్ రెడ్డి, కామిరెడ్డి మౌలి రెడ్డి, వేనాటి రాజారెడ్డిలు ఎమ్మెల్యే విజయశ్రీ కి ఘన స్వాగతం పలకడం జరిగింది. గ్రామంలో మహిళలు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రతి పార్టీ కార్యకర్త లు ప్రజలకు వివరించాలని తెలియజేశారు. గత ప్రభుత్వం పాలన గాలికి వదిలేసి, అప్పుల ఊబిలో నెట్టిన ఆంధ్రప్రదేశ్ ను మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి బాటలో నడిపిస్తూ, సూపర్ సెక్స్ పథకాలు నెరవేరుస్తూ, అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తున్నాడని కొని ఆడారు. అటు నిరుపేదల అభివృద్ధి, నిరుద్యోగులకు ఉపాధి, రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను నెరవేర్చనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేనాటి యుగంధర్ రెడ్డి, బాలిరెడ్డి, శివాలయం దేవస్థానం చైర్మన్ వెంక రెడ్డి, తిరుమూరు బాబు రెడ్డి, పర్వత రెడ్డి మురళి రెడ్డి, గండవరం రమేష్ రెడ్డి, జడ్పిటిసి ఇందుమతి, మహిళా అధ్యక్షురాలు పళని కళ్యాణి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెంచురామయ్య, తిరుపతి జిల్లా పార్టీ మహిళా కార్యదర్శి వల్లం విజయమ్మ,సీఐ మురళీకృష్ణ, ఎస్సై కొండప నాయుడు, ఎలక్ట్రికల్ ఏ ఇ మురళి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ అంత్యక్రియల్లో అంతా తానై..

### పాడె మోసిన టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్





**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 12**

పెన్నేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచు, టీడీపీ నాయకుడు కోవూరు ఏడుకొండలు (47) గుండెపోటుతో శుక్రవారం మృతిచెందగా టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్ టీడీపీ నాయకులతో కలసి గ్రామంలోనే ఉండి అంత్యక్రియలు ముగిసేవరకు అంతా తానై కార్యక్రమం నిర్వహించారు. తనకు అత్యంత సన్నిహితుడు కావడంతో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పునబాక పోలయ్యతో కలసి ఏడుకొండలు పాడె మోశారు. ఏడుకొండలుతో తనకు గల అనుభవాలను గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతం అయ్యారు. దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడు మృతి చెందగా యాదవ సామాజిక వర్గానికి టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్ మృతుడు కుటుంబానికి చెదోడు వాదోడుగా ఉంటూ వ్యవహారించిన తీరు అందరిని ఆలోచనలో పడేసింది. ప్రస్తుతం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి ఏదైనా ఇబ్బంది జరిగితే అదే సామాజిక వర్గానికి చెందిన వారు పక్కకు తప్పించుకుంటున్న నేపథ్యంలో టీడీపీ నాయకుడు ఏడుకొండలు మృతి పట్ల అయన పడిన మనోవేదన చెప్పుకోవలసిన అంశం. ఈ సందర్భంగా కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ పార్టీకి వీరాభిమాని ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## జనసేన కోట వినుత డ్రైవర్ హత్య ఏ పార్టీకి సంబంధంలేదు... బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి - పెన్ పవర్, జూలై 12**

జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కోట వినుత పై వచ్చిన అభియోగాలపై శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో పత్రికా సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొజ్జలసుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత, చంద్రబాబు వద్ద డ్రైవర్ గా పని చేస్తున్న. శ్రీనివాసులు అలియాస్ రాయుడు అనే వ్యక్తి హత్యకు గురవడంతో అందుకు సంబంధించి కోటా వినుత అతని భర్త కోటా చంద్రశేఖర్ తోపాటు మరో ముగ్గురునీ అరెస్టు చేసినట్లు చెన్నై పోలీసులు తెలిపారు అన్నారు. శ్రీనివాసులు హత్యకు గురికావడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. కోటవినుత వద్ద పనిచేస్తున్న యువకుడు చనిపోవడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కోట వినుతను జనసేన పార్టీ నుండి సస్పెన్షన్ చేశారని సమాచారం వచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం వారి కుటుంబం పై సానుభూతి వ్యక్తం చేశారు. కొంతమంది వ్యక్తులు చెన్నైలో రెండు వాహనాలలో మృతదేహాన్ని తరలించారని పోలీసులు నుండి తనకు సమాచారం వచ్చిందని తెలిపారు. కానీ ప్రతిపక్ష పార్టీలు వీటిని శవ రాజకీయాలు చేయడానికి చూస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కలిసిమెలిసి ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. రాయుడు హత్యకు పార్టీలకు ఎటువంటి సంబంధం లేదని ఈ హత్య చేసిన వారిని పోలీసులు విచారించి కఠినంగా శిక్షిస్తారని తెలియజేశారు. మద్రాసు నుంచి సాయంత్రం శ్రీనివాసులు మృతదేహం శ్రీకాళహస్తికి వస్తుందని ఆ యువకుని. అంతక్రియలు తానే స్వయంగా పాల్గొని తెలియజేశారు. తదుపరి విచారణ తర్వాత పూర్తి సమాచారం తెలుసుకుని పత్రికా సోదరులకు తెలియజేస్తారని తెలిపారు.

## డ్రోన్ కెమెరాతో నైట్ బీట్




**తిరుపతి/పెన్ పవర్/జూలై 12**

జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో అర్ధరాత్రి సమయంలో చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో తొండవాడ, బీడీ కాలనీ, జడ్పీ హైస్కూల్ ప్రాంతంలో డ్రోన్ టీం అధునాతనమైన మాట్రిక్ థర్మల్ 4 డ్రోన్ కెమెరాతో నైట్ బీట్ నిర్వహించడం జరిగినది. అధునాతనమైన మాట్రిక్ థర్మల్ 4 డ్రోన్ కెమెరా తొండవాడ బైపాస్ సమీపంలోని చెట్లు పోదలవైపు పరిశీలించగా.. చెట్టు పోదలు మధ్య కటికి చీకట్లో ఆటో ఉన్నట్లు అందులో నలుగురు వ్యక్తులు ఉన్న దృశ్యాలను చిత్రికరించింది. వేంటనే స్పందిన డ్రోన్ టీం సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీసు వారు అర్ధరాత్రి సమయంలో ఇక్కడ ఎవరు ఉన్నారు...? ఎం జరుగుతుంది అని నలువైపులా ముట్టడించం జరిగినది. అయితే ఆటోలో నలుగురు వ్యక్తులు ఫుల్ గా మద్యం సేవిస్తున్నట్లు గుర్తించారు. పదేపదే తిరుపతి జిల్లా పోలీసు వారు తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నాము. ఎనిమిది గంటలు సమయం దాటిన తరువాత మీ బిడ్డలు ఎక్కడ ఉన్నరో అరా తీసుకొవాలని తెలియజేయడమైనది. మీ బిడ్డలు ఇంటికి వచ్చే వరకు పదేపదే ఇంటికి వచ్చే వరకు ఫోన్స్ చేస్తునే ఉండండి. మీ బిడ్డలు ఫోన్స్ లిఫ్ట్ చేయని పక్షంలో వారి స్నేహితులకు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అప్పుడే మీ బిడ్డలు ఇంటికి వస్తారు... తెలియచేస్తున్నాము. ఈ నలుగురు యువకులను పోలీసు వారు గమనించ కూడా ఉండినట్లయితే మద్యం మత్తులో వాహనం నడిపి ఏదైనా జరగరానిది జరిగితే... ఆ తల్లిదండ్రులు గర్భసోకం ఎవరు తీర్చలేనిదని గుర్తుపెట్టుకొవాలి. ఏదైనా యాక్సిడెంట్ జరిగితే మీతో పాటు అన్యం పుణ్యం తెలియని వాహన చోదకుల కుటుంబ సభ్యులు కూడా మీవల్లన రోడ్డున పడాల్సివస్తుందని మర్చిపోవద్దు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా అర్ధరాత్రి సమయంలో డ్రోన్ కెమెరాలతో నిరంతరము బిట్స్ నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని గమనిస్తూనే ఉంటాయనే సంగతి మర్చిపోవద్దని మరోసారి గుర్తు చేస్తున్నాము. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తిరుపతి జిల్లా ప్రజలకు పోలీసు వారు తెలియజేయడమైనది.

## ఘనంగా శ్రీ సత్యసాయి రథోత్సవేడుకలు






**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 12**

శ్రీకాళహస్తి పట్టణంలో భగవాన్ శ్రీ సత్య సాయి వారి రథోత్సవేడుకలను శనివారం నాడు పట్టణ పురవీధులలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ పాండురంగారావు మాట్లాడుతూ... భగవాన్ శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని పేరిట శ్రీ స్వామివారి చిత్రపటాన్ని ఆవిష్కరించి భక్తులు స్వామివారి సంపూర్ణ అనుగ్రహం పొందలనే సదుద్దేశంతో ఈ ప్రేమ ప్రవాహిని కార్యక్రమాన్ని శ్రీ సత్య సాయి భగవాన్ ఆస్థానమైన పుట్టపర్తి దేవస్థానం నుండి మే 6వ తేదీన ప్రారంభించడం జరిగిందని ఈ ప్రేమ ప్రవాహిని రథోత్సవాలు జూలై 30 నాటికి పూర్తి అవుతుందన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణానికి ప్రేమ ప్రవాహిని రథోత్సవ మహోన్నత కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు అమర్నాథ్, మాజీ ఉపాధ్యక్షులు వరప్రసాదుల అధ్యక్షతన సమీతి సేవ గ్రామ మైన కొత్తకండ్రిగలో శనివారం ఉదయం ప్రేమ ప్రవాహిని రథాన్ని ప్రారంభించి అనంతరం శ్రీకాళహస్తి పట్టణంలో ముత్యాలమ్మ గుడివీధిలో ఉన్న భగవాన్ శ్రీ సత్య సాయిమందిరం వద్ద వుంచి విశేషంగా పూజలు, భజనలు నిర్వహించి పురవీధులలో అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో భక్తులు, మహిళా విశేషంగా స్వామివారి ఊరేగింపులో పాల్గొని కర్పూర నీరాజనాలు నారికేళాలు సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శ్రీ సత్య సాయి సేవ సమితి అధ్యక్షులు, కమిటీ సభ్యులు, వాలంటీర్లు, భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## విద్యార్థుల దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై 12**

సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 32 వ వార్డులో సంస్కృత పాఠశాలలో ఆవరణలో ఉన్న గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక నీటి సమస్య ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి వెంటనే విద్యార్థులు దాహార్తి తీర్చాలని హుకుం జారీ చేశారు. దీంతో మున్సిపల్ అధికారులు, సిబ్బంది శనివారం మున్సిపల్ కొళాయిని ఏర్పాటు చేశారు. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థులు స్థానిక ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్, టౌన్ బ్యాంక్ మాజీ సభ్యుడు పోలూరు శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకుడు షాబుద్దీన్, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పాము కాటుకు గురై మహిళ మృతి

**సీతారామపురం పెన్ పవర్డ జూలై12**

పాము కాటుకు గురై మహిళ మృతి చెందిన ఘటన సీతారామపురం మండలంలోని సింగా రెడ్డి పల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సింగారెడ్డిపల్లి హరిజానవాడ కు చెందిన అంకి. పుష్ప (39) అనే మహిళ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేది. అదే క్రమంలో ఇటీవల తరచూ వేపకాయలు వేరుకుని అమ్ముకునేదని అందులో భాగంగా శనివారం సింగారెడ్డి పల్లి గ్రామంలో వేపకాయలు ఏరుకునేందుకు వెళ్లగా అక్కడ పాము కాటుకు గురవడంతో అది గమనించిన స్థానికులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు తెలిపారు. రెండు నెలల క్రితమే ఆమె భర్త కూడా అనారోగ్యం కారణంగా చనిపోయాడు. ఈ ఘటనతో సింగారెడ్డి పల్లి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# అంతర్జాతీయ మలాల దినోత్సవం

**బాలికల విద్యతోనే సమానత్వం**

**అభివృద్ధిబాలికల జీవితాన్ని మార్చేశక్తివిద్యకు ఉంది**





**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 12**

ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి రూరల్ మండలం దొడ్ల మిట్ట గిరిజన కాలనీలో మలాలా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మలాలా పేరు ఒక స్ఫూర్తి ఒక ఉద్దేశం ఒక దీక్ష మలాల పాకిస్తాన్లో ఎంతో వెనుకబడిన ప్రాంతంలో పుట్టినప్పటికీ చిన్న వయసులో బాలికల చదువు కోసం ఆమె తీసుకున్న చొరవ ఆమె చేసిన పోరాటం సాహసం మనకు ఆదర్శంగా నిలిచింది బాలికల కు విద్య అవసరం లేదని పాఠశాలల్లో చదవరాదని తాలిబండ్లు దాడి చేస్తున్న 11 ఏళ్ల బాలిక బాలికలకు చదువు అవసరం అని ఎలుగెత్తి చాటింది దేశ ప్రజల మద్దతు చాయి మలాలపై తాలిబాన్ తుపాకీతో కాల్చారు గాయపడి కొద్ది నెలలపాటు శస్త్ర చికిత్సలు అనంతరం కోరుకున్న మలాల తిరిగి బాలికల హక్కుల కోసం యుద్ధాలకు వ్యతిరేకంగా మతోన్మాద వ్యతిరేకంగా కృషి చేశారు నోబెల్ ప్రపంచ శాంతి బహుమతి పొందారు ఐక్యరాజ్యసమితిలో బాలికల హక్కుల కోసం పోరాడిన మలాల పుట్టినరోజు జూలై 12 మలాల దినోత్సవం గా ప్రకటించారు అటువంటి మలాల ధీరత్వాన్ని మానవతా విలువలను ధైర్య సాహసాలు మనం కొనసాగించాలని బాలికలకు విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బాలల సంఘం ప్రతినిధులు కుసుమ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# లైబ్రరీ సైన్స్ అధ్యాపక సంఘ సర్వ సభ్య సమావేశం

## డొక్కా మాణిక్య వర ప్రసాదరావు

**పెన్ పవర్, గుంటూరు, జిల్లా 12**

గుంటూరు ప్రభత్వ జూనియర్ కళాశాల (బాలికలు ) నందు లైబ్రరీ సైన్స్ అధ్యాపక సంఘ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డొక్కా మాణిక్య వర ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సమావేశం లో లైబ్రరీ సైన్స్ అధ్యాపకులకు.. ప్రిన్సిపాల్ గా పదోన్నతులు ఇచ్చిన జిఓ 76 ని 12.3.2024 నుండి అమలు చేయాలనీ 8.7.2025 న హైకోర్టు కాంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ కేసు లో ఇచ్చిన ఆర్డర్ అమలు చేయాలనీ సర్వ సభ్య సమావేశం లో తీర్మానించి, డైరెక్టర్ శ్రీమతి క్రీతికా శుక్లా ని కోరారు. ఈ సమావేశం లో 26 జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో అధ్యాపకులు పాల్గొన్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. తాతారావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్. రమేష్ బాబు, సంఘ ఫైనాన్స్ సెక్రటరీ ఎమ్. వెంకట రంగయ్య పాల్గొన్నారు.




# జనసేన కార్యకర్త దారుణ హత్య

**సూత్రధారులుగా వినుత దంపతులు**

**కీలక నిందితులుగా మరో ముగ్గురు**

**విచారిస్తున్న తమిళనాడు పోలీసులు**
















**శ్రీకాళహస్తి - పెన్ పవర్, జూలై 12**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి కోటా వినుత వ్యక్తిగత సహాయకుడు సీహెచ్ రాయుడు అలియాస్ శ్రీనివాసులు(22) దారుణ హత్యకు గురైన ఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆయన మృతదేహాన్ని చెన్నై నగరంలోని కూవం నదిలో సెవెన్ వెల్స్ పోలీసులు గుర్తించారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన తమిళనాడు పోలీసులు రాయుడు హత్యకేసులో కోటా వినుత, ఆమె భర్త చంద్రబాబులతో పాటు మరో ముగ్గురు జనసేన కార్యకర్తలను నిందితులుగా అనుమానిస్తూ శనివారం అరెస్టు చేశారు. వివరాల్లోకి పోతే.. రాయుడు కు 15 సంవత్సరాల వయస్సు ఉన్నప్పటి నుంచి వినుత దంపతుల వద్ద కారు డ్రైవరుగా, వ్యక్తిగత సహాయకుడిగా పని చేస్తున్నారు. అయితే గత నెల 22వ తేదీన రాయుడికీ, జనసేన పార్టీకి ఇకపై ఇలాంటి సంబంధం లేదనీ, పార్టీ విద్రోహ చర్యల కారణంగా ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్లు వినుత అధికారిక ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో రాయుడు గత పది రోజుల కిందట అదృశ్యమయ్యాడు. అనంతరం ఈ నెల 8వ తేదీన కూవం నదిలో శవమై కనిపించాడు. వేలా


FIRST INFORMATION REPORT
TAMIL NADU POLICE
INTEGRATED INVESTIGATION FORM-I
(Under Section 173 BNSS)
1. District: FLOWER BAZAAR P.S.: SEVEN WELLS Year: 2025 FIR No.: 185 Date: 08-07-2025
2. Act(s): THE BHARATIYA NAGARIK SURAKSHA SANHITA (BNSS), 2023 Sections: 194
3. (a) Occurrence of Offence Day: TUESDAY Date From: 08-07-2025 Date To: -
Time Period: Before Time From: 12:30 Hrs Time To: -
(b) Information received at P.S. Date: 08-07-2025 Time: 13:00 Hrs (c) General Diary Reference: Entry No(s)
13. Action Taken: Since the above report reveals Commission of Offence(s) u/s as mentioned in item No.2, registered case and took up the investigation.

అనే వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు మృతుడి శరీరంపై ఉన్న టాటూ, కత్తి పోట్ల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ పుటేజీ ఆధారంగా కారు వివరాలు రాబట్టడం తో నిందితులను పట్టుకోగలిగామని తమిళనాడు పోలీసులు తెలిపారు. రాయుడిని ఎక్కడో చంపి శవాన్ని తీసుకొచ్చి కూవం నదిలో పారేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వివాహేతర సంబంధం, పార్టీ విద్రోహ చర్యల కారణంగా హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వినుత భర్త ప్రోత్సాహంతో జనసేన కార్యకర్తలు కావలి శివకుమార్(36), షేక్ తాషన్(28), గోపి(24)లు హత్య చేసి ఆ తరువాత కారులో చెన్నై తీసుకొచ్చి కూవం నదిలో పడేసినట్లు చెప్పారు. విచారణలో భాగంగా వినుత, ఆమె భర్త చంద్రబాబులతో పాటు శివకుమార్, షేక్ తాషన్, గోపీ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.




**పార్టీ నుంచి సస్పెండ్ చేసిన జనసేన...:** జనసేన కార్యకర్త రాయుడు హత్య కేసులో చిక్కుకున్న కోటా వినుతను ఆ పార్టీ అధిష్టానం సస్పెండ్ చేసింది. ఆమె పార్టీ విధి విధానాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నందున ఈ చర్యలు తీసుకున్నట్లు ఆ పార్టీ నేత వేములపాటి అజయ్ కుమార్ ప్రకటించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొద్దిరోజులుగా ఆమెను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంచినట్లు తెలిపారు.

# గడపగడపకు సంక్షేమం...

**చంద్రబాబుతోనే అభివృద్ధి సంక్షేమం.. -ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి....**







**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై 12**

రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం ఎస్ఎన్ పురం, గంగుంట తూకివాకం పరిసర ప్రాంతాల్లో శనివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి కార్యక్రమం మొదలెట్టారు. వర్షం సైతం లెక్కచేయకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. కాలనీ వాసులకు కాలనీ దారిని ఏర్పాటు చేయాలని, అర్హులైన పేదవాళ్లకు ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికే రేణిగుంట మండలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలుపరుస్తున్నారని అన్నారు. తల్లికి వందనం ఉచిత గ్యాస్ అమలు చేస్తున్నారని త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు పథకాలను ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి గడపకు వెళ్లి వృద్ధులను మహిళను పలకరించి పింఛన్ రేషన్ తల్లికి వందనం ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాల అమలు గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముక్కంటి సేవలో రాష్ట్ర మంత్రి మరియు ప్రభుత్వ విప్





**శ్రీ కాళహస్తి పెన్ పవర్, జూలై 12**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరస్వామి అమ్మవారి దర్శనార్థం శని వారం నాడు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మరియు తుని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యనమల దివ్య, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు విచ్చేసారు. వీరికి స్థానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ ఇ.ఒ టి. బాపి రెడ్డి ఘనంగా స్వాగతం



పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం శ్రీ మృత్యుంజయ లింగం వద్ద స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు అనంతరం దేవస్థానం వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ల మునిరాజా నాయుడు తదితర పట్టణ నాయకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ఆగ్రోస్ కార్యాలయాన్ని పరిశీలించిన ఆగ్రోస్ చైర్మన్ మాలేపాటి










**కావలి పెన్ పవర్ జూలై 12**

రాష్ట్ర ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శనివారం నెల్లూరులోని రైల్వే ఫీడర్స్ రోడ్డు నందుగల జిల్లా ఆగ్రోస్ కార్యాలయాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రిక పరికరాలను పరిశీలించి, అనంతరం కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యాలయంలో జరిగే కార్యకర్తలను నిశ్చితంగా అడిగి తెలుసుకుని కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతూ, ఆగ్రోస్ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని, అలాగే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పరికరాలను వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని రైతులకు తెలియజేయాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో సంస్థ నెల్లూరు జిల్లా మేనేజర్ డి. విద్యాసాగర్ కార్యాలయ సిబ్బంది బి. శ్రీనివాసులు, ప్రసాదరావు, వై.ఎన్. మూర్తి,కరిముల్లా, జగదీష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం
# వ్యక్తి దుర్మరణం



**పొదిలి, పెన్ పవర్, జూలై 12**

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన శనివారం నాడు జరిగింది ఈ సంఘటన పొదిలి-ఒంగోలు రహదారి లోని అగ్రహారం సమీపంలో జరిగింది మర్రిపూడి మండలం శివరాయిని పేట గ్రామానికి చెందిన ఎం నెహేమియా అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై పొదిలి నుండి వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆర్టిసి బస్సు ఢీకొంది ఈ ప్రమాదంలో నెహె మియా అక్కడికక్కడే దుర్మరణం చెందాడు సమాచారం తెలుసుకున్న పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు సంఘటన స్థలాన్ని చేరుకొని, ప్రమాదం జరిగి న తీరుతెన్నుల గురించి పరిశీలించారు ఈ సంఘటనపై పొదిలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నారు.

## సోషల్ మీడియా అధ్యకుడు మర్రి రాజు పుట్టినరోజు వేడుకలు



**పామూరు, పెన్ పవర్, జూలై12**

వైయస్ఆర్ సీపీ కనిగిరి నియోజకవర్గం సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు పుట్టినరోజు సందర్భంగా వైసిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, దద్దాల నారాయణ యాదవ్ గంగసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, వై.వి. సాయి కిరణ్, షేక్ చాంద్ బాష, షేక్ గయాజ్, గట్ల విజయభాస్కర్ రెడ్డి లు మర్రి రాజు ను దుశ్శాలువతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ నందు ఉచిత శిక్షణ

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 12**




ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామీణ ప్రాంత యువకులకు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ నందు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లుగా రూడ్ సెట్ సంస్థ డైరెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 22వ తేదీ నుండి ఆగస్టు 20వ తేదీ వరకు 30 రోజులు ఒంగోలులో శిక్షణ ఇస్తామన్నారు. 18 ఏళ్ల నుండి 45 ఏళ్ల లోపు యువకులు తమ వివరాలతో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి, సదుపాయాలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గలవారు ఈ ఫోన్ 9573363141 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

## వైస్ ఎంపీపీ షేక్ రసీదు ను పరామర్శించిన ఇంచార్జి దద్దాల, గంగసాని

**పామూరు, పెన్ పవర్, జూలై12**

పట్టణ వైసీపీ 3వ ఎంపీటీసీ వైస్ ఎంపిపి షేక్ రషీద్ ఇటీవల షుగర్ వలన కాలి వెళ్ళు తీసివేయడం కారణంగా ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తీసుకొని కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, గంగసాని హుస్సేన్ రెడ్డి, వై.వి. సాయికిరణ్ , షేక్ చాంద్ బాషా, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, షేక్ గయాజ్ భాష, షేక్, చాంద్ బాషా, బారా షరీఫ్, గాయకవాడ సుభాషిని, పద్మ , రసూల్, శ్రీరామ శ్రీనివాసులు, చెనికల శ్రీనివాసులు, పిన్నిక రత్తయ్య లు పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు ఆరాతీసి త్వరగా కోలుకోవాలని దద్దాల ఆకాంక్షించారు.



# పేదరికం లేని సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## సుపరిపాలనకు చిరునామా కూటమి పాలన









**ఉలవపాడు పెన్ పవర్, జూలై 12:**

పేదరికం లేని సమాజ నిర్మాణం కోసమే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.

శనివారం ఉలవపాడు మండలం ఉలవపాడు పంచాయతీ అంబేద్కర్ నగర్ లో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పెన్షన్ పెంపుదల ఉచిత గ్యాస్ సిలిండర్ తల్లికి వందనం మరియు పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.. ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుంటే వారి జాబితాను సిద్ధం చేయాలని పార్టీ నాయకులకు ఆదేశించారు రాష్ట్రంలో పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని అందులో భాగంగానే గత ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల వద్దకే వెళ్లి అందిస్తున్నారని ఒకవేళ అందరిని వారు ఉంటే ఏ కారణం చేత అందలేదన్న విషయం పై విచారణ జరిపి సంక్షేమ పథకాలు అందజేసే విధంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కృషి చేస్తున్నామన్నారు.అందులో భాగంగానే సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకునే కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే తెలియజేశారు.. ప్రజలు కూటమి ప్రభుత్వం పనితీరుపై హర్షం వ్యక్తం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.

ఉలవపాడు పంచాయతీని మోడల్ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు శాయశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే నాగేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరుతోటి గిరి, ఎంపీటీసీ యలమందమ్మ, అంచు పోగు వాసు, బొడ్డు ప్రసాద్ తొట్టెంపూడి మాల్యాద్రి చింతల సింగయ్య, దాసరి వెంకటరావు పాలేటి నారాయణస్వామి, సన్ని బోయిన ప్రభావతి జంగాల కోటేశ్వరమ్మ బెల్లంకొండ సుభరత్తమ్మ వాయల జాలమ్మ, కట్టా కృష్ణ, అమ్మనబ్రోలు రమేష్ అమ్మనబ్రోలు మాధవ ఓగోబోయిన యానాది, మాల్యాద్రి కోటు బాలయ్య, జంగాల శివప్రసాద్ ఎస్కే ఖాదర్బాషా ఎస్కే బాబు బడితల శివప్రసాద్ బత్తిన ప్రసాద్ బడితల సాంబయ్య, బెల్లం కృష్ణమోహన్ పోలుబోయిన శ్రీను, మద్దసాని మహేంద్ర మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పొదిలిలో చురుగ్గా సుపరిపాలనలో
# తొలి అడుగు కార్యక్రమం








**పొదిలి, పెన్ పవర్, జూలై 12**

పొదిలి లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చురుగ్గా జరుగుతోంది ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పొదిలి పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు కార్యక్రమాన్ని అట్టహాసంగా సాగిస్తున్నారు అలాగే తమ తమ పరిధిలోని ఇండ్ల వద్దకు వెళ్లి ఏడాది పాలనలో రాష్ట్రంలోని తెలుగుదేశ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, వాటికి సంబంధించిన కరపత్రాలను అందజేస్తున్నారు ఈ కార్యక్రమం పట్ల శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రత్యేక శ్రద్ధాసక్తులు చూపిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళుతున్నారు దీంతో పొదిలి ప్రాంతంలో ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాగుతోంది.

## రాష్ట్రస్థాయి బండలాగుడు పందెం పోటీలలో
# ప్రథమ స్థానంలో నిలిచిన వేటపాలెం ఎద్దులు

### *బాదినేనిపల్లి గ్రామంలో ఆనందోత్సవాలతో సాగిన బండ లాగుడు పందెం పోటీలు.*
### *4 విజేతలకు నగదు బహుమల అందించి అభినందించిన నిర్వాహకులు.*



**కొమరోలు పెన్ పవర్ జూలై 12**

కొమరోలు మండలం బాదినేని పల్లె గ్రామంలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి బండలాగుడు పందెం పోటీలలో బాపట్ల జిల్లా, వేటపాలెం నకు చెందిన అత్తోట శిరీష చౌదరి, శివరామకృష్ణ చౌదరి లకు చెందిన ఎద్దులు 5646.06 అడుగుల దూరం లాగి ప్రథమ విజేతగా నిలిచాయి ఎద్దుల యజమానులకు 50 వేల రూపాయలు నగదు బహుమతి నిర్వాహకులు కామూరి బ్రదర్స్ అందజేశారు. వైయస్సార్ కడప జిల్లా బాలయ్య గారి పల్లె గ్రామానికి చెందిన షేక్ మహిమున్న మల్లెల మరియు విష్ణువర్ధన్ రెడ్డి లకు చెందిన ఎద్దులు 5230 అడుగుల దూరం లాగి ద్వితీయ స్థానంలో నిలిచి 40 వేల రూపాయల నగదు బహుమతిని అందుకున్నాయి. నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన బోరెడ్డి కేశవరెడ్డి ఎద్దులు 5123 .06 అడుగుల దూరం లాగి తృతీయ స్థానంలో నిలిచాయి. ఆమెరకు 30,000 రూపాయలను కైవసం చేసుకున్నాయి. కడప జిల్లా తాడికోట్ల గ్రామానికి చెందిన లక్ష్మి రెడ్డి కాజీపేట మరియు వెంకట్రాంరెడ్డి ఎద్దులు 5021.07 అడుగుల దూరం లాగి నాలుగో స్థానంలో నిలిచి ,20వేల రూపాయల నగదు బహుమతిని పొందాయి. నంద్యాల జిల్లా వనికం దిన్నె గ్రామానికి చెందిన పెద్ద సరబయ్య ఎద్దులు 4800 అడుగుల దూరంలోకి ఐదో స్థానంలో నిలిచి 15000 నగదు బహుమతి పొందాయి. ప్రకాశం జిల్లా ఎర్రబాలెం గ్రామానికి చెందిన హేమలత నాయుడు ఎద్దులు 4066.07 అడుగుల దూరంలోకి ఆరో స్థానానికి ఎంపికై 10000 రూపాయల నగదును పొందాయి. కడప జిల్లా తెల్లపాడు గ్రామానికి చెందిన ఖాసిం బుల్స్ పొదిలి మరియు జయన్న ఎద్దులు 3400 అడుగులు దూరంలాగి ఏడవ స్థానానికి ఎంపికై ఐదు వేల రూపాయల నగదును పొందాయి. ఎద్దుల విజేతలను ఆ గ్రామ పెద్దలు పోటీల నిర్వాహకులు అభినందించారు.

## ఆక్విడక్ట్ పనులను పరిశీలిస్తున్న డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్, టిడిపి నాయకులు





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 12**

మండల కేంద్రమైన భట్టిప్రోలు సమీపంలో ఉన్న వెల్లటూరు ఛానల్ ఆక్విడక్ట్ పనులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాన్ని మురళీధర్ రావులు శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గం లోని నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలంతో పాటు వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు కాలువపై రూ 10 కోట్ల 75 లక్షల నిధులతో నిర్మిస్తున్న అక్విడెక్ట్ నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు సకాలంలో నీరు అందించే విధంగా పనులు త్వరగా పూర్తి చేయలన్నారు.ఈ మేరకు కాంట్రాక్టరుకు తెలియ జేశారు. రానున్న ఖరీఫ్ సీజన్ కు రైతులు సాగునీటికి ఇబ్బందులు పడకుండా త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

## ఇరిగేషన్ అధికారులతో సమావేశం



**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 11**

పెడన నియోజవర్గంలో రైతుల ఎదుర్కొంటున్న నీటి సమస్యపై ఇరిగేషన్ ఈ ఈ, డి ఈ, జె ఈ, లతో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యాలయంలో శనివారం పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత. కృష్ణ ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్లవల్లేరు లాకులు ద్వారా వచ్చే పంట నీరును సక్రమంగా అందించాలని, దిగువ ప్రాంతమైన కృత్తివెన్ను మండలానికి పూర్తిస్థాయిలో నీరు అందించి రైతులను ఆదుకోవాలని అలాగే మల్లేశ్వరం వంతెన దగ్గర 5 అడుగులు నీరు వచ్చేలా మెయింటెన్ చేయాలని ఎమ్మెల్యే అధికారులు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో డిసి చైర్మన్లు నీటి సంఘం అధ్యక్షులు మరియు మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి మోసాలను ఎండగడదాం

**విమర్శలకు ప్రతి విమర్శలతో సమాధానం చెప్పాలి**

**దాడులు చేయడం మంచి పద్ధతి కాదు**

**కూటమి ఏడాది పాలనలో**

**రాష్ట్ర ప్రజలంతా మోసపోయారు**

**ప్రభుత్వ వైఫల్యాలు మోసాలను**

**ప్రజల్లోకి తీసుకెళ్తాం**

**వైయస్సార్సీపీ విస్తృత సమావేశంలో పాల్గొన్న**

**బూచేపల్లి,అన్నా,బత్తుల,జంకే, వెన్న హనుమారెడ్డి**

















**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూలై 12**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్టా అని ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం స్థానిక బి కన్వెన్షన్ హాల్ లో వైఎస్ఆర్ సీపీ విస్తృతస్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, 18 ఏళ్లు దాటిన యువతులకు ప్రతినెల 1500 , ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు, ఉద్యోగం వచ్చేవరకు నిరుద్యోగ భృతి, ఏడాదికి ఉచితంగా మూడు వంట గ్యాస్ సిలిండర్లు పంపిణీ అని చెప్పిన చంద్రబాబు ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు నారా చంద్రబాబునాయుడు, సంవత్సరం కాలం అధికారంలో ఉండి మెనిఫెస్టోలో చెప్పిన ఏ హామిని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయారని వెంకాయమ్మ తెలిపారు. పార్టీలో నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో నేను, జిల్లా స్థాయిలో శివప్రసాద్ రెడ్డి, రాష్ట్ర స్థాయిలో జగన్ అండగా ఉంటారన్నారు. వైయస్ జగన్ ప్రారంభించిన పనులకు ఇప్పుడు మరల ప్రారంభిస్తున్నారని అన్నారు. అంతా చంద్రబాబు చేస్తున్నట్లు వ్యవహించడం సరైనది కాదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గానికి అభివృద్ధి పనులు ఏమి తీసుకువచ్చారో స్థానిక ఎమ్మెల్యే చెప్పాలని ప్రశ్నించారు. పొదిలికి జగన్ పొగాకు రైతుల కోసం వస్తే జనాభా ఆదరణ చూసి టిడిపి జీనించుకోలేక పోయిందన్నారు. వైయస్సార్ సిపి కార్యకర్తలపై దాడి చేసి వారిపై కేసులు నమోదు చేయడం దారుణం అన్నారు. ఆ సంఘటనలో అన్యాయంగా వైసీపీ కార్యకర్తలను జైలు పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తల కోసం ఇందాకైనా పోతామని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు బ్రహ్మానంద రెడ్డి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, జిల్లా వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు వెన్న హనుమారెడ్డి లు మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో తిరిగి వైయస్ జగన్ ని ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. 2.0 లో కార్యకర్తలందరికీ అండగా జగన్మోహన్ రెడ్డి ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచట పాలనపై ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మ్యాజిక్ ఆర్ట్స్ అండ్ యూనివర్సిటీ అవార్డుల ప్రధానోత్సవం -డాక్టర్ సురేష్ బాబు





**పెన్ పవర్, గుంటూరు, జూలై 12**

ఫరీదాబాద్ మ్యాజిక్ ఆర్ట్స్ అండ్ యూనివర్సిటీ అవార్డు ప్రధాన ఉత్సవానికి 18 వ సారి ముఖ్య అతిథిగా గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డాక్టర్ సురేష్ బాబు తదితరులు చైర్మన్ డాక్టర్ సి పి యాదవ్ తదితరులు అవార్డుల ప్రధాన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుండి అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది. అవార్డు తీసుకున్న ప్రతి ఒక్కరు సమాజంలో మరింత పేరు ప్రతిష్టలు సమాజ సేవ చేస్తూ అందరికీ సహాయ సహకారాలు అందిస్తూ నేడు జీవన విధానంలో జరుగుతున్న మార్పులు సమాజంలో నేడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కొన్ని సంస్థలు ఎలాంటి అనుమతులు లేకుండా అవార్డుల కార్యక్రమాలు నిర్వహించడం బాధాకరం దురదృష్టకరం ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సమాజం లో మరింత బాధ్యతగా వ్యవహరిస్తూ మరిన్ని అవార్డులు ఉన్నత స్థానాలు చేరుకోవాలని తెలియజేస్తూ అవార్డుల కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ వీక్షిస్తున్న అందరికీ మ్యాజిక్ ఆర్ట్స్ అండ్ యూనివర్సిటీ యాజమాన్యానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ అవార్డుల ప్రధానోత్సవానికి రావడం ఎంతో గర్వకారణం ఆనందంగా ఉందని తాను 2022 అవార్డులు ప్రధాన ఉత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారి తో కలిసి ముఖ్యఅతిథిగా రావడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది బాధ్యతలు మరింత తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన డాక్టర్ సి పి యాదవ్ కి డా రాజేంద్ర సైనీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయుచున్నాను.

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే మాకు న్యాయం జరిగింది

**మున్సిపల్ ఉద్యోగులు..**

**ప్రత్తిపాటి పుల్లారావుకు కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ ఉద్యోగులు..**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 12:**

మున్సిపాలిటీలో గతంలో జరిగిన అవుట్‌సోర్సింగ్ కుంభకోణం కేసులో సస్పెండ్ అయిన కొందరు మున్సిపల్ అధికారులు తిరిగి విధుల్లో చేరారు. పురపాలక శాఖ ఉన్నతాధికారులు వారి సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంలో తమకు పూర్తి సహాయ సహకారాలు అందించిన స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు మున్సిపల్ ఉద్యోగులు శాలువ కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా, ఉద్యోగుల సమస్యను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లి, దాని పరిష్కారానికి కృషి చేసిన 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలికి కూడా ఉద్యోగులు మరియు ఎమ్మెల్యే ప్రత్తిపాటి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గారు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే మాకు న్యాయం జరిగిందని తెలిపారు, తిరిగి విధుల్లో చేరడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ షేక్ బేరింగ్ మౌలాలి. మున్సిపల్ ఉద్యోగులు షేక్ అబ్దుల్ ఖాదర్. జమీర్. రమేష్ తదితరులు ఉన్నారు.

## కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ల నియామక పత్రాలను అందించిన ఎమ్మెల్యే డా.అరవింద బాబు



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూలై 12**

నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన వివిధ కోఆపరేటివ్ సొసైటీల కొత్త చైర్మన్లు మరియు మెంబర్లకు శనివారం అధికారికంగా నియామక పత్రాలు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే డా?? చదలవాడ అరవింద బాబు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. లింగంగుంట్ల కోపరేటివ్ సొసైటీ చైర్మన్: కన్యధార రాజు, మెంబర్లు: ఎస్.జి బాషా, శుద్ధపల్లి నవీన్. జొన్నలగడ్డ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్: ఎర్రం రాంబాబు, మెంబర్లు: దుగ్గి బాబురావు, ముప్పాళ్ల వెంకట నరసింహారావు. ఇక్కుర్రు కోపరేటివ్ సొసైటీ చైర్మన్: కొల్లి వెంకటేశ్వర్లు,మెంబర్లు: చెరుకూరి కావేరి, కుంభా పొలయ్య. విప్పర్ల కోపరేటివ్ సొసైటీ చైర్మన్: జల్లిపల్లి శేషమ్మ, మెంబర్లు: యమర్తి అంజలీదేవి, గంగవరపు శ్రీనివాసరెడ్డి. సంతగుడిపాడు కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్: పొనుగోటి శ్రీనివాసరావు, మెంబర్లు: మోదుగుల కొండలు, కల్లూరి ఆంజనేయులు. బుచ్చిపాపనపాలెం కోపరేటివ్ సొసైటీ చైర్మన్: సూరాబత్తుల రామారావు, మెంబర్లు: మలే కొండారెడ్డి, బండారు పిచ్చమ్మ. రొంపిచర్ల కోపరేటివ్ సొసైటీ చైర్మన్: పల్లెల వెంకటరత్నారెడ్డి, మెంబర్లు: వీరవల్లి సుబ్బయ్య, ఇంటూరి రాజశేఖరరెడ్డి, అన్నవరం కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్: కుందేటి రామబ్రహ్మం, మెంబర్లు: కామినేని వెంకట రంగారావు, గుండపనేని కోటేశ్వరరావు. సుబ్బయ్యపాలెం కోపరేటివ్ సొసైటీ చైర్మన్: ఇంటూరి వెంకట ప్రసాద్, మెంబర్లు: పోనుగోటి పద్మజ, రోతు బ్రహ్మయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ "గ్రామీణ అభివృద్ధిలో కోపరేటివ్ సొసైటీల పాత్ర ఎంతో కీలకం అన్నారు. కొత్తగా నియమితులైన సొసైటీ ప్రతినిధులు సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు సొసైటీ నెంబర్స్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు





**పెన్ పవర్, నరసరావుపేట ప్రతినిధి, జులై 12**

నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు శనివారం పట్టణంలోని స్థానిక 3వ వార్డు నందు పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సైడ్ కాలువల లోని పూడికను తీశారు. వార్డు నాయకులతో కలిసి స్థానికులను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొట్ట కిరణ్ కుమార్, అంకమ్మ చౌదరి, బి క్రాంతి, శానిటరీ ఇన్స్పెక్టర్ రమాదేవి, కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.